దిన పత్రిక
తొలి సమయం

ఆదివారం । 17 । మే । 2026

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బాలగాని గోపీకృష్ణ గౌడ్

తొలి సమయం, ఇల్లందు;మే, 16



భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా బీజేపీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపీకృష్ణ గౌడ్‌ను జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా బాలగాని గోపీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ నిర్ణయించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తన వంతు పాత్ర పోషించానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అలాగే సహకరించిన పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బొగ్గు రవాణా అవకాశాలు ఇవ్వడంలేదంటూ టిప్పర్ ఓనర్ల ఆవేదన

తొలి సమయం, ఇల్లందు;మే, 16



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం, కోయగూడెం ఉపరితల గనిలో బొగ్గు రవాణాలో 14 టైర్ల టిప్పర్లకు అవకాశాలు తగ్గించడంతో టిప్పర్ ఓనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గుత్తేదారు 16 టైర్ల భారీ వాహనాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో తమ వాహనాలు నిలిచిపోయి ఫైనాన్స్ కిస్తీలు చెల్లించడం భారమైందని తెలిపారు. ఈ సమస్యపై అసోసియేషన్ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహిస్తున్న సమయంలో టిప్పర్ యజమాని రవి పురుగుల మందుతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. అక్కడికి చేరుకున్న టేకులపల్లి ఎస్సై రాజేందర్ అతడిని అడ్డుకునే క్రమంలో పురుగుల మందు కళ్లలో పడడంతో స్వల్ప గాయాలయ్యాయి. ఘటనతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: మంత్రి పొంగులేటి



## - కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గుజ్జర్లపూడి రాంబాబు

తొలి సమయం, కామేపల్లి; మే 16

కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన గుజ్జర్లపూడి రాంబాబు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డిలను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నేతలు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టీపీసీసీ మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు ధనియాకుల హనుమంతరావు, ఇల్లందు ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు రాంబాబును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ మనుగడకు చిత్తశుద్ధితో పని చేయాలని, వర్గాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ పెద్దల సలహాలు, సూచనలు తీసుకుంటూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని గుజ్జర్లపూడి రాంబాబు తెలిపారు.

# ఇల్లందు సబ్‌జైలును సందర్శించిన జడ్జి స్వరూప కాటం



తొలి సమయం, ఇల్లందు;మే, 16

స్థానిక సబ్‌జైలు ను ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం శనివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీల వివరాలను అడిగి తెలుసుకుని, వారు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. జైలు మెనూ ప్రకారం ఖైదీలకు అన్ని సదుపాయాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ఖైదీలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు పరిసరాలను పరిశీలించిన జడ్జి పలు రికార్డులను తనిఖీ చేశారు. జైలులో నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు లీగల్ ఎయిడ్ న్యాయవాది కీర్తి కార్తిక్, సబ్‌జైలు సూపరింటెండెంట్ చంద్రశేఖర్, జైలు సిబ్బంది సాంబ, శాంతి స్వరూప్, భాస్కర్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.